ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 31 । మే । 2025 । పేజీలు: 4



14 రకాల పంటలకు మద్దతు ధర పెంపు
## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
2

### లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను
# త్వరగా నిర్మించుకోవాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి)** లింగంపేట్ మండల కేంద్రంలో ఫార్మీన్ బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి మార్క్ అవుట్ ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, కానీ రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికిన్లక్ రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, దశల వారీగా నిర్మాణాలను బట్టి , పూర్తయిన ఇండ్లకు మొత్తం 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్



పరిశీలించారు. వర్షకాలం ప్రారంభానికి ముందే మురికిం కాలువల లోని చెత్తను తొలగించాలని, వర్షం నీటికి అడ్డుగా ఉండకుండా సరిచేయాలని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.



### భూభారతి కార్యక్రమాన్ని
# రెవెన్యూ సిబ్బందికి వివరించాలి
### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 30 (ప్రజాజ్యోతి)** పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనుభవాలను జిల్లాలోని మిగతా మండలాల్లోని రెవిన్యూ సిబ్బందికి వివరించడానికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర భూ పరిపాలన కమీషనర్ నవీన్ మిట్టల్ పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూ భారతి కార్యక్రమం పై నాలుగు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత జిల్లాలోని లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పై కమీషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో 4225 దరఖాస్తులు రావడం జరిగాయని, వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ వివరించారు. ఆమోదం తెలిపిన వాటిలో విజయగాధలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ పాల్గొన్నారు.

## పేదలు ఇల్లు కట్టుకోవాలనే రోజులు వచ్చేసాయి



రామారెడ్డి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారురాలు గంగవ్వ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో తిరుపతి రెడ్డి , స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ , కార్యదర్శి క్రాంతి కుమార్, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ , టౌన్ వైస్ ప్రెసిడెంట్ నామాల రవి , పిప్పరి లింబాద్రి తదితరులు పాల్గొనారు.



2

### పిల్లల భవిష్యత్తుకు
# ప్రభుత్వ పాఠశాల పునాది
బడిబాట కార్యక్రమం.. కార్పొరేట్ విద్యతో సమానం
ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి మెరుగైన చదువు కోసం



## పుస్తె మట్టెలు అందజేత

**రామారెడ్డి, మే 30 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కాచిగూడ మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు నుండి మద్దికుంట గ్రామంలోని తోట బిక్షపతి,చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహా నిమిత్తం పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో రామారెడ్డి మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి కాల హనుమాన్లు, దబ్బురి స్వామి ల్యాగల మహిపాల్, పాలికలనర్సింలు, చిందంవసంత్, తోటరాజు, తోటలింగం, కుల బాంధవులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి మే-30( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గూల విఠల్ చిన్న కుమారుడు గోవర్ధన్ అమెరికాలో ఎం.ఎస్ పూర్తి చేసుకొని ఇటీవలే ఉద్యోగంలో చేరారు. కొడుకుకు ఉద్యోగం వచ్చిందని సంతోషించేలోపే రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందడంతో సమాచారంతో తల్లిదండ్రుల తీరని శోకం మిగిల్చింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్ శుక్రవారం తిమ్మారెడ్డిలో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కోడుకు మృతితో శోక సంద్రంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## అభివృద్ధిని అడ్డుకున్న ఎమ్మెల్యే

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 30** బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం బీబిపేట్‌లో మండల అభివృద్ధి కార్యాల యం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ మండల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ప్రోటోకాల్ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. మండలంలో జరిగే అభివృద్ధికి ఎమ్మెల్యే అడ్డుకోవడం సరికాదని ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ వెంకట్ గౌడ్ వెంకట్ గౌడ్ మ్యాదరి సత్తయ్య మరియు పట్టణ అధ్యక్షులు మల్లు గారి మహేష్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్నం వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలి

### పడిగాడ రాజేశ్వరరావు

**రామారెడ్డి మే 30 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే సన్న వడ్లకు చెల్లించవలసిన 500 బోనస్ విడుదల చేయాలని మండల మాజీ జెడ్పీటిసి రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అన్ని పంటలకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరికి సన్నవడ్లకు 500 బోనస్ ప్రకటించి ఖరీఫ్ లో ఇచ్చిన ప్రభుత్వం రబ్బి వచ్చేసరికి బోనస్ ఊసే ఎత్తడం లేదని అసలు ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో వర్షాలు వస్తున్నందున బోనస్ విడుదల చేస్తే తమకు పెట్టుబడి సాయం అందుతుందని రైతుల ఆశతో ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సదాశివనగర్ రామారెడ్డి మండలంలో ఇప్పటివరకు 42,000 క్వింటాళ్ల సన్నవడ్లను ప్రభుత్వానికి రైతుల అమ్మారు బోనస్ కోసం ఎదురుచూస్తున్నా రైతాంగానికి ప్రభుత్వం నిరాశ మిగిలిస్తుందని అసలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏ పథకం ఎప్పుడు కూడా పూర్తిస్థాయిలో ఎప్పుడు అమలవుతుందో ఎప్పుడూ నిలిపివేస్తారో అర్థం కావడం



లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొంత మంది రైతులకి ఎగ్గొట్టిన ప్రభుత్వం రైతు భరోసా 4 ఎకరాల కె పరిమితం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది.అని అర్థం కావడం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రుణమాఫీ కొంతమంది రైతులకు ఎగ్గొట్టిన ప్రభుత్వం రైతు భరోసా 4 ఎకరాలకే పరిమితం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి గొంతు కోస్తున్న వస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బోనస్ డబల్ విడుదల చేయాలని రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### 14 రకాల పంటలకు మద్దతు ధర పెంపు

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 30.** దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందంవెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధిపరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిదురు సాయిలు బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ పట్టణ ప్రధాన



కార్యదర్శి చిరంజీవి ఉమేష్ బీర్కూరు మండల ప్రధాన కార్యదర్శి యోగి కౌన్సిల్ సభ్యులు తృప్తి ప్రసాద్ , చీకట్ల రాజు, కిషన్ మోర్చామండల అధ్యక్షులు కొండని గంగారం రామకృష్ణ సాయి రెడ్డి దత్తు సాయి అంజయ్య అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాల పునాది

### బడిబాట కార్యక్రమం.. కార్పొరేట్ విద్యతో సమానం

### ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి మెరుగైన చదువు కోసం

**రామారెడ్డి, మే 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని గోకుల్ తాండ పరిధిలో పేరెంట్స్ , టీచర్స్ మీటింగ్ లో భాగంగా పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించడం జరిగింది. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతంగా విద్యను బోధిస్తున్నాయని అదేవిధంగా తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం లలో పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందని ఈ యొక్క విషయాన్ని తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలకు పంపించడం మేలు, డబ్బులు వృధా ఖర్చు చేసుకోకుండా మెరుగైన విద్యను పిల్లలకు అందించడం తల్లిదండ్రుల బాధ్యత, అని తల్లిదండ్రులతో చర్చించారు. అలాగే ముందస్తు బడిబాట లో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ఒకటవ తరగతిలో చేర్పించాలని పిల్లల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది.కార్యక్రమం లో స్కూల్ టీచర్స్ యాదయ్య, భూపతి శ్రీనివాస్, అబ్దుల్ ఖదీర్, సిఆర్పి మహముద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీర్కూరు ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా వైద్య అధికారి

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 30** బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి లోపల అన్ని గదులు, పరిసరాలు చూసి సంతృప్తి వ్యక్తం, చేశారు. సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉండాలన్నారు వచ్చేది వర్షా కాలం సీజన్ కావడంతో సంబవించే వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు.



## బెస్ట్ అవలేబుల్ స్కూల్‌కు
# దరఖాస్తుల స్వీకరణ
### జూన్ 26 లాటరీ పద్ధతిలో ఎంపిక

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజా జ్యోతి, మే 30 :** 2025-26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 102 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 101 సీట్లు ప్రవేశాల కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ/విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సోషల్ వెల్ఫ్ ర్ ఈడీ తెలిపారు. 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 102 సీట్ల ను ఎస్సి గూప్-%×% (7), గూప్-%××% (61), గూప్-%×××% (34) సీట్లు కేటాయించారు. 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 101 సీట్ల ను గూప్-%×% (7), గూప్-%××% (60), గూప్-%×××% (34) గా సిట్లను కేటాయించారు. దరఖాస్తు ఫారములు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయము నిజామాబాద్ లో మే 31, 2025 నుంచి జూన్ 16 2025 వరకు అందుబాటులో ఉంటాయి. 1వ తరగతి లో దరఖాస్తు చేయు విద్యార్థినీ/విద్యార్థులు జూన్ 1, 2019 నుంచి మే 31, 2025 మధ్యలో జన్మించిన వారై ఉండవలెను. దరఖాస్తు చేయు విద్యార్థినీ/విద్యార్థుల తల్లిదండుల/సంరక్షకుల వార్షికాదాయము గామీణ పాంతంలో రూ. 1. 50 లక్షలు, పట్టణ పాంతంలో రూ.2 లక్షలు లకు మించరాదు. 5వ తరగతి లో దరఖాస్తు చేయు విద్యార్థినీ/విద్యార్థులు 4వ తరగతి బోనఫైడ్, పోగెస్ కార్డు జిరాక్స్ ను తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచవలెను. వీటితో పాటు కుల ధృవీకరణ పత్రము (తహశీల్దారు ద్వారా జారీ చేసినది). ఆధాయ ధృవీకరణ పత్రము (01-04-2025 తదుపరి నుండి తహశీల్దారు ద్వారా జారీ చేసినది). నేటివిటీ ధృవీకరణ పత్రము (తహశీల్దారు ద్వారా జారీ చేసినది). పుట్టిన తేది ధృవీకరణ పత్రము (తహశీల్దారు/మున్సిపాలిటీ/మున్సిపాల్ బోర్డ్ ద్వారా జారీ చేసినది). ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలు తప్పనిసరిగా గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించవలెను. పైన తెలిపిన ధృవ పత్రములలో దేనినైన జతపర్చనిచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి, నిజామాబాద్ లో జూన్ 16, 2025 సాయంత్రం 5.00గం.ల లోపు సమర్పించవలెను. నిర్ణీత కాల వ్యవధి తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. జూన్ 20, 2025న జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యములో లాటరీ పద్దతిన ఎంపిక చేస్తారని తెలిపారు.

## నిషేదిత జాబితాలో నుంచి
# ప్లాట్లను తొలిగించాం
### పంచాయితీ కార్యదర్శి సరేంధర్



**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయం ఎదురుగా ఛీనూర్ గ్రామ శివారు పరిధిలో సుమారుగా 100 ప్లాట్లను ఉన్నతాధికారుల సహకారంతో నిషేదిత జాబితాలో నుంచి తొలిగించినట్లు పంచాయితీ కార్యదర్శి సరేంధర్ తెలిపారు.ఏప్రిల్ 28న ప్రజాజ్యోతి దినపత్రికలో ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా.... వందల ప్లాట్లు నిషేదితా జాబితాలోకి అనే శీర్షికను అధికారులు స్పందించి వివిధ దఫాలుగా సర్వే నిర్వహించి శుక్రవారంతో ఆ లేఅవుట్ లోని మొత్తం పాట్లను నిషేదిత జాబితా నుంచి తొలిగించారు.2020లో అప్పటి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రవేశ పెట్టి రెగ్యులరైజ్ పేరిట రూ.1000 ఫీజును చెల్లించుకుందని,అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్. (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించిందన్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒకేసారి పరిష్కరించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను అమలు చేయడంతో చినూర్ గ్రామ శివారు పరిధిలో 100 ప్లాట్లకు గాను ఒక్క ప్లాట్లకు ఆమోదం రాకపోవడంతో ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి డిఎల్పీవో సురేందర్ సహకారంతో వివిధ దఫాలుగా సర్వే చేపట్టి,158/13 సర్వే నంబరులోని ప్లాట్లకు సంబందించిన నివేదికను జిల్లా ఉన్నతాధికారుల సమర్పించి నిషేధిత జాబితా నుండి తొలిగించినట్లు ఆయన తెలిపారు.దింతో ప్లాట్ల యజమానులు హర్షం వ్యక్తం చేశారు.


ప్రజాజ్యోతి
29 Apr 2025 - Page 6
ఎల్ఆర్ఎస్ తెచ్చిన తంటా..
వందల ప్లాట్లు నిషేదితా జాబితాలోకి!

### ఎల్.ఆర్.ఎస్ రాయితీ నేడే చివరి తేదీ

ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీతో చెల్లించుకొనేందుకు నేడు చివరి తేదీ కావున ప్లాట్ల యజమానులు రాయితీ తో కూడిన ఎల్.ఆర్.ఎస్ ఫీజును చెల్లించి, వారి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని పంచాయితీ కార్యదర్శి కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మసాన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసినట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని,ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# శ్రీ గంగమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 30** బిబిపేట్ మండలంలోని శివరాంరెడ్డిపల్లి (యాడారం) గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ గంగమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శుక్రవారం ఆవాహిత మండప ఆరాధన నిత్య పూజ యంత్ర ప్రతిష్ట శిఖర ప్రతిష్ట, ప్రతిష్టాంగ హెూమాలు, కలసస్యములు, పూర్ణాహుతి, నేత్రోనిమీలనము, అలంకరణ, బలి, శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం అంగరంగ వైభవంగా కళ్యాణ మహెూత్సవం వేద బ్రాహ్మణులచే భాజా భజంత్రీలతో అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ట పూజ కార్యక్రమం జరిపించారు. అనంతరం బ్రాహ్మణ సన్మానం, దాతల సన్మానం, ఆశీర్వచనం, ఉద్వాసన అవమృతం, జరిపించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## దామారంచలో ఇందిరమ్మ ఇండ్లకు
# భూమి పూజ

**ప్రజా జోతి బీర్కూర్ మే 30.** బీర్కూర్ మండలం దామరాంచ గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి భూమిపూజ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని అర్హులైన పేదలకు ఇండ్ల కల్పించాటానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకువచ్చిందని తెలిపారు. ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ గంగారాం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాపు కాంత్ రెడ్డి, దొంతురామ్ కాశిరామ్, లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.




## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా పర్సనల్ లాబోర్డ్ ఆధ్వర్యంలో నిరసన సమావేశం

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, మే 30 :** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా పర్సనల్ లాబోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సమావేశం పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఏఎంఐఎం పార్టీ శాసనసబా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ వివిధ పార్టీల నాయకులు ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు వివిధ ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ దేశంలో శాంతిని చెడగొట్టే ఉద్దేశంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. మందిర్ మసీదు అంశంపై ప్రజలు పోరాడుతుండాలనేదే ప్రధాని ఉద్దేశం. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ బిల్లు ధ్యేయం కాదు అని ఆయన అన్నారు. ముస్లింల మసీదులు, దర్గాలు, శ్మశానవాటికలను స్వాధీనం చేసుకోవడానికి బిల్లు ప్రయత్నిస్తోంది అన్నారు. ఈ బిల్లు రాజ్యాంగవిరుద్ధ బిల్లుఅని సెక్యులర్ పార్టీలు సంఘాలు దీనిని సమర్థించవద్దు' అని ఆయన కోరారు. ముస్లిమేతరులను వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో భాగం చేయడాన్ని బిల్లు అనుమతిస్తుందని, ఇతర మతాల మందిరాల యాజమాన్యంలో ఆయా మతాలకుచెందినవారిని మాత్రమే సభ్యులను చేస్తున్నారని కూడా పేర్కొన్నారు. ప్రభుత్వం రాజ్యాంగవిరుద్ధమైన, ముస్లింవ్యతిరేక చర్య తీసుకుంటున్నది ఆరోపించారు. పార్లమెంట్ లో మరియు రాజ్యసభలో కొద్దిపాటి తేడాతో మాత్రమే బిల్లు పాస్ అయింది. సెక్యులర్ పార్టీలు మాత్రం బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. నేను నా సొంత ఖర్చులతో సుప్రీంకోర్టు లో కేసు వేశాను. సుప్రీంకోర్టు వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా తీర్పిస్తుందని ఆశిస్తున్నాం. మనం న్యాయబద్ధంగా ఏలాంటి ఆవేశాలకు పోకుండా సామరస్యంగా సెక్యులర్ సంఘాలు సెక్యులర్ పార్టీలతో కలిసి బిల్లు రద్దు అయ్యే వరకు పోరాటం చేద్దాం అని అన్నారు. అనంతరం ఏంఐఏం అసదుద్దీన్ మాట్లాడారు.



## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి కళ్యాణం

**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలం లోని తాండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల కులదైవమేనా పెద్దమ్మ తల్లికి ఆలయ విగ్రహ ప్రతిష్ట ఉత్స వాలను అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారి ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట,యంత్ర ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్టను నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కల్యాణ మహెూత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద్ వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీద గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి,విఠల్ గౌడ్,మండల్ యూత్ అధ్యక్షులు శ్రీరాంగౌడ్,ఎలారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుములు సత్యం,ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేస్తేనే పదవులు

### విభేదాలకు దూరంగా ఉండాలి

### పార్టీ వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు

### నిజామాబాద్ అర్బన్ ఇంచార్జి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, మే 30:** నిజామాబాద్ అర్బన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు కేశవేణు అధ్యక్షతన కాంగ్రెస్ భవన్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ట్రైబల్ వెల్ఫేర్ చైర్మన్ తిరుపతి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎక్కువ సమయం కేటాయించిన, ప్పుడే .ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. ఈరోజు బిఆర్ఎస్ బీజేపీ చేసిందేమీ లేదు. ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలి. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులుగా తీర్చిదిద్దుతాం. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి. ఏఐసీసీ ఆదేశాలు మేరకు డివిజన్ పట్టణ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం, భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. %ఖఎతీ% డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళు ్ల ఇస్తుంది. ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచేది ఎవరు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉన్నాం కావున మనలో మనం కలిసి ఉండాలి. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు పార్టీ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూత్ మొబిలిటీ పథకానికి ఎంపికైన స్నేహిత్

### ఉచితంగా యూకే లో జాబ్ కు ఎంపిక

**ఆర్మూర్,మే 30 ఆర్ సి (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న యూత్ మొబిలిటీ పథకానికి ఆర్మూర్ పట్టణానికి చెందిన గుమ్మడి స్నేహిత్ (రిక్కీ) ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. బీ.టెక్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ పూర్తి చేసుకున్న స్నేహిత్ యూత్ మొబిలిటీ పథకానికి దరఖాస్తు చేసుకోగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారులను ప్రకటించింది. ఈ పథకానికి ఎంపికై యూకే లో ఉద్యోగం సాధించిన స్నేహిత్ కు ఉచితంగా వీజా సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వమే కల్పిస్తుంది. యూకే లో ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా తల్లిదండ్రులు గుమ్మడి సుజాత, శంకర్ (సీనియర్ జర్నలిస్ట్) హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు దళిత ఐక్య సంఘటన నాయకులు గుమ్మడి చంద్రయ్య, సీఎస్ఐ దయాసిన్ లే సెక్రటరీ ప్రభుకిరణ్ లల్లు, మాజీ జిల్లా అధికారిని నిర్మల హృదయ న్యాయవాది జీజీ రామ్, ఎన్ఆర్ఐ విశాల్ , కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ ఫయీం, మాజిద్, జనార్ధన్, బండి గంగారాం, నవనీత్ రాజ్, సాల్మన్ రాజ్, సుందర్ రాజ్, జర్నలిస్టులు సాగర్, పొన్నాల చంద్ర శేఖర్, దూద్ వాడ్ శ్రీనివాస్, జాఫర్ అలీ, అహ్మద్ అలీ, సతీష్, జోయల్ చంద్ర, బొడ్డు గోపి, మెడికల్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి చెంతకు టీఎన్జీవో పంచాయతీ

### జిల్లా ఇంచార్జీ మంత్రికి ఫిర్యాదు చేసిన టీఎన్జీవోలు

### వివాదంలోకి జిల్లా సంఘం

### నిధులు దారి తప్పడం, ఉద్యోగి పట్ల వ్యవహారం

### రాష్ట్ర కమిటీకీ సైతం ఫిర్యాదు

**(నిజామాబాద్ బ్యూరో – ప్రజాజ్యోతి)** నిజామాబాద్ టీఎన్జీవో పంచాయతీ ముదిరి పాకాన పడుతుంది. గత కొద్ది రోజులుగా అంతర్గతంగా నునూతున్న వివాదంపై ఏకంగా కొందరు టీ ఎన్ జీ వో లు జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఫిర్యాదు చేయడంతో మరోసారి తెరపైకి వచ్చింది. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఇంచార్జీ మంత్రిని కలిసిన టీఎన్జీవోలు తమ నాయకునిపై ఫిర్యాదు చేయడమే కాకుండా టీఎన్జీవోలో జరుగుతున్న అక్రమాలపై సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కాంగ్రెస్ లో కీలక పాత్ర పోషించే బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి దృష్టిలో పెట్టినట్లు చెపుతున్నారు.

### ఏం జరుగుతుంది.?

నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోఎస్ వివాదానికి కేంద్రంగా మారింది. జిల్లాలో ఇటీవల జరిగిన సభ్యత్వం ప్రకారం 11 వేలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరి సమస్యల పరిష్కార కోసం పని చేస్తూ ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా వ్యవహారించాలి. కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. సభ్యత్వం డబ్బులతో వాహనం కొనుగోలు చేయడం, సభ్యుల సమస్యలపై సకాలంలో స్పందించక పోవడం, సీనియర్ సిటీజన్స్ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మహిళ ఉద్యోగి పట్ల టీఎన్జీవో నేత వ్యవహరించిన తీరు మరింత వివాదం జరిగినట్లు తెలుస్తుంది. వీటిపై జిల్లాలోని కొందరు టీఎన్జీవోలు రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేసిన స్పందన రాకపోవడంతో ఏకంగా జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేయడం ఉద్యోగ వర్గాల్లో చర్చనియాంషంగా మారింది. ఇంత జరిగిన టీ ఎన్ జీ వో లు మాత్రం బయట ఎక్కడ నోరు మేదపకపోవడం గమనార్హం.